క్లుప్తంగా

ఆర్ఐపై ఫిర్యాదు

కొత్తూరు: కొత్తూరు రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ సహదేవరెడ్డిపై చర్యలు తీసుకోవాలని పట్టణానికి చెందిన రాఘవేందర్‌యాదవ్ గురువారం అదనపు కలెక్టర్ తిరుపతిరావుకు ఫిర్యాదు చేశారు. నూతనంగా నిర్మిస్తున్న ఇంటి యాజమానులు, కుల, ఆదాయ, ఇతర ధృవపత్రాల కోసం కార్యాలయానికి వచ్చే విద్యార్థులు, ప్రజల నుంచి ఆర్ఐ డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. గతంలో ఇలాంటి ఆరోపణల పైనే ఆయనను అప్పటి కలెక్టర్ అమయ్‌కుమార్ జిల్లా కార్యాలయానికి అటాచ్ చేసినట్లు వివరించారు. కాగా తిరిగి ఇదే కార్యాలయంలో విధుల్లో చేరిన ఆర్ఐ విద్యార్థులు, ప్రజలను లంచాల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి విచారణ చేసి ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని కోరారు.

కీర్తికి ఘన సన్మానం


కీర్తిని సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొందుర్గు: కూచిపూడి నృత్యంలో మహానంది జాతీయ పురస్కారం అందుకున్న కీర్తిని గురువారం కొందుర్గు కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. కీర్తి ఓ వైపు జిల్లేడ్ చౌదరిగూడ మండలం పీర్జాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూనే నృత్య కళలో జాతీయ స్థాయిలో రాణించడం అభినందనీయమన్నారు. ఆమె మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నరేందర్, అంజిరెడ్డి, మహేందర్, రవీందర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ప్రధానం

ఇండస్ ఇంటర్నేషన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫరిదాఫాజ్


మొక్కలు నాటుతున్న విద్యార్థులు

శంకర్‌పల్లి: పర్యావరణాన్ని పరిరక్షించడమే ప్రధాన కర్తవ్యమని ఇండస్ ఇంటర్నేషన్ స్కూల్ ప్రిన్సిపాల్ ఫరిదాఫాజ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కొండకల్ శివారులోని ఇండస్ ఇంటర్నేషన్ స్కూల్‌లో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2023 గ్రాడ్యుయేషన్ బ్యాచ్ 12వ తరగతి విద్యార్థులు పాల్గొని వివిధ రకాల ఔషధగుణాలున్న 120 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. అడువులు అంతరించిపోవడంతో వాతావరణంలో పెనుమార్పులు వస్తున్నాయన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని, సమాజంలో జరుగుతున్న విషయాలను గమనించాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలను నాటడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైభవంగా వేంకటేశ్వర రథోత్సవం


రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

షాద్‌నగర్‌టౌన్: ఫరూఖ్‌నగర్‌లోని వేంకటేశ్వర ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భగా ఆలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారి రథాన్ని పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు, నారాయణరెడ్డి, బాబయ్య, ప్రతాప్‌రెడ్డి, అంతయ్య, బాల్‌రాజ్, సాయీశ్వర్‌రెడ్డి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన సీబీఐటీ విద్యార్థులు

మణికొండ: విజయవాడలోని ప్రసాద్ పొట్లూరి సిద్ధార్థ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో నిర్వహించిన 24 గంటల జాతీయ స్థాయి హాకథాన్‌లో సీబీఐటీ సీఎస్ఈ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. హ్యాకథాన్‌లో విద్యార్థులు మహ్మద్‌సోను, మేఘనాథ్‌రెడ్డి, అబిటెక్, గోపిచంద్‌లు బృందంగా ఏర్పడి పాల్గొన్నారు. వారు హ్యాకథాన్‌లో రెండవ బహుమతిని గెలుచుకుని రూ.20వేల నగదు పురస్కారాన్ని పొందారు. ఈ సందర్భంగా వారిని గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రవీందర్‌రెడ్డి అభినందించారు.

పల్లె, పట్నం సింధూర వర్ణం

- కోలాహలంగా అంజన్న శోభాయాత్ర
- మార్మోగిన జైహనుమాన్ నామస్మరణ

హనుమాన్ జయంతి వేడుకలు చేవెళ్ల, షాద్‌నగర్ నియోజకవర్గాల పరిధిలో ఘనంగా నిర్వహించారు. పవనసుతుడి జన్మదినం సందర్భంగా వైభవంగా ఆంజనేయుడి విగ్రహాల శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో భక్తులు, వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. పలు ఆలయాల్లో నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. సింధూర వర్ణం తలపాగాలు ధరించి.. చేతిలో జెండాలు పట్టుకుని హనుమాన్ నామస్మరణతో భారీ ర్యాలీలు నిర్వహించారు.


షాద్‌నగర్ రూరల్: హనుమాన్ శోభాయాత్రను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్


మొయినాబాద్: చిలుకూరు బాలాజీ ఆలయం వద్ద మాట్లాడుతున్న శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్


కొందుర్గు: రామచంద్రాపూర్‌లో అన్నదానం చేస్తున్న శంకర్ తదితరులు


షాబాద్: కేసారంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భీంభరత్


షాద్‌నగర్: శివ మారుతి గీతా అయ్యప్ప మందిరంలో తాండ్ర విశాల దంపతులు


మొయినాబాద్: శోభాయాత్రలో మాట్లాడుతున్న శ్రీలతారెడ్డి


చేవెళ్ల: ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన 36 అడుగుల హనుమాన్ విగ్రహం


చేవెళ్ల: ఆలూరులో శోభాయాత్రను ప్రారంభిస్తున్న నాయకులు


మొయినాబాద్ రూరల్: హిమాయత్‌నగర్ ర్యాలీలో పాల్గొన్న నాయకులు

పౌష్టికాహారంపై అవగాహన కల్పించండి

డాక్టర్ స్రవంతి


ఏఎన్ఎంలకు చీరలను పంపిణీ చేస్తున్న డాక్టర్ స్రవంతి

షాద్‌నగర్: గర్భిణులకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని డాక్టర్ స్రవంతి ఏఎన్ఎం, ఆశ వర్కర్లకు సూచించారు. గురువారం చించోడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ డే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ.. గర్భవతులు తీసుకునే ఆహారంపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. సమయం ప్రకారం తీసుకుంటూ.. అందులో పాలు, ఆకుకూరలు, పండ్లు, గుడ్లు ఎక్కువగా ఉండేలా చూసుకోవాలన్నారు. గర్భిణులకు ఐరన్ మాత్రలను పంపిణీ చేయాలని, చిన్నారులకు అందజేసే వ్యాక్సిన్‌ల గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసూతి చేయించుకోవడం వల్ల కలిగే లాభాలు, ప్రభుత్వం అందజేస్తున్న ప్రోత్సహకాలను వివరించాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాన్పుల సంఖ్య పెంచే విధంగా ఆరోగ్య సిబ్బంది తగిన చర్యలు చేపట్టాలన్నారు. ప్రతీ బుధ, శనివారం ఏడాదిలోపు చిన్నారులకు విధిగా వ్యాక్సిన్లు ఇవ్వాలని సూచించారు. విధి నిర్వాహణలో ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వం ఏఎన్ఎంలకు సరఫరా చేసిన చీరలను పంపిణీ చేశారు. ఈ సమావేశంలో హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, హెల్త్ సూపర్‌వైజర్లు చంద్రకళ, శ్రీరమ, బి.చంద్రకళ, ఫార్మాసిస్టు ఉదయ్‌కుమార్, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ

మొయినాబాద్ రూరల్: అఖిల భారత యాదవ సంఘంలో ఖాళీగా ఉన్న పదవులను పలువురికి కట్టబెట్టారు. యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా సురంగల్ యాదగిరి యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సాయి యాదవ్, చేవెళ్ల నియోజకవర్గ కన్వీనర్‌గా పోతుల రాజుయాదవ్, యువజన కమిటీ శంకర్‌పల్లి, మొయినాబాద్ మండలాల అధ్యక్షులుగా శ్రీకాంత్ యాదవ్, ప్రభాకర్ యాదవ్‌లను నియమించారు. ఈ మేరకు గురువారం వారికి యూత్ విభాగం జిల్లా అధ్యక్షుడు లక్ష్మీపతియాదవ్ నియామకపత్రాలు అందజేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అంజయ్య యాదవ్, జంగయ్య యాదవ్, రవీందర్ యాదవ్, పవన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కళలు.. సంస్కృతికి దర్పణాలు

షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



ఉగాది పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్‌రూరల్: కళలు మన సంస్కృతి దర్పణాలు అని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. పట్టణంలోని ఈడెన్ ఫంక్షన్ హాలులో సంస్కార భారతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీవీ రంగయ్య ఆధ్వర్యంలో ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కళలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కళలు మన జీవన ప్రమాణాలకు అద్దం పడతాయన్నారు. ప్రచార సాధనల సహకారంతో ఇంట్లో నుంచే కళలను వీక్షించే అవకాశం ఉందన్నారు. షాద్‌నగర్ ప్రాంతంలోని కళాకారుల ఇబ్బందులు తీర్చేందుకు నిర్మిస్తున్న కళాభవన్‌ను త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. కళాకారులను ప్రోత్సహిస్తూ కళారంగ అభ్యున్నతికి పాటుపడుతున్న సంస్కార భారతి సభ్యుల సేవలు మరువలేమన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, సంస్కార భారతి గౌరవసలహాదారు సింగారం శ్రీనివాస్, శ్రీవర్ధన్‌రెడ్డి, అగ్గనూరి విశ్వం, రమేశ్, రమేశ్‌చారి, రంగనాథం, శివ, నవీన్‌కుమార్, సాయికృష్ణ, ప్రణీత పాల్గొన్నారు.

పనుల పరిశీలన

షాద్‌నగర్‌టౌన్: పట్టణంలోని 22వ వార్డు అంజయ్య కాలనీలో పార్కు నిర్మాణ పనులను గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకన్న పరిశీలించారు. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మధ్యలో నిలిపివేశాడని స్థానిక కౌన్సిలర్ నడికూడ సరిత కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కమిషనర్ పార్కు నిర్మాణ పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనులు వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జూన్ 5వరకు 'అమృతపానం'

షాద్‌నగర్: అమృతపానం సేవిస్తే శరీరానికి బలాన్నిస్తుందని పాలమూరు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. వేసవిలో ప్రజా దాహార్తిని తీర్చేందుకు అమృతపానం పేరుతో అంబలి పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ మేరకు గురువారం పట్టనంలోని బాలాజీ టౌన్‌షిప్‌లో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్, ట్రస్టు చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అమృపానం కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. రాగి, అరికెలు, సామలు, కొర్రలు, అండుకొర్రలు, జొన్నలతో కూడిన మిశ్రమాన్ని అంబలిగా తయారు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు ఐదు వేల లీటర్ల అంబలిని తయారు చేసి 50వేలకు మందికి పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మొదటి రోజు ట్రస్టు ఆధ్వర్యంలో 60 నమో అమృతపానం కేంద్రాలను నియోజకవర్గ పరిధిలో ప్రారంభించామన్నారు. జూన్ 5 వరకు ఈ కేంద్రాల్లో అంబలి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, మోహన్‌సింగ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం చూపు.. దేశంవైపు

చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

- ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

చేవెళ్ల: ప్రపంచ దేశాలన్నీ భారతదేశంవైపు చూస్తున్నాయని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో పార్టీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి తెలంగాణలో ప్రజాస్వామ్య పరిరక్షణకోసం అవినీతిని అంతమొందించేందుకు సాగుతున్న పోరాటంలో ప్రతీ ఒక్కరం భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రకాశ్, జిల్లా కార్యదర్శి వెంకట్‌రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జెండాల ఆవిష్కరణ

బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని మల్కాపూర్, దేవునిఎర్రవల్లి, ముడిమ్యాల, ఆలూరు, ఊరేళ్ల, కందవాడ, అల్లవాడ, పామెన, న్యాలట, రామన్నగూడ, కమ్మెట, ఎన్కేపల్లి, రావులపల్లి, తదితర గ్రామాల్లో ఆయా గ్రామాల బీజేపీ, బీజేవైఎం, యూత్‌నాయకుల ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఎగురవేశారు.

'వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం'

షాబాద్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీదే అధికారమని చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి కంజర్ల ప్రకాశ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని షాబాద్, రేగడిదోస్వాడ, సంకెపల్లిగూడ, మాచన్‌పల్లి తదితర గ్రామాలల్లో బీజేపీ పార్టీ ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులను సీఎం కేసీఆర్ దారి మళ్లించి నిధుల దుర్వినియోగానికి పాల్పడుతున్నాడన్నారు. బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం బీజేపీ నాయకులు తులసీరామ్ విజయ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, బీజేవైఎం స్వచ్ఛభారత్ సెల్ కన్వీనర్ రాము, యువ మోర్చా జిల్లా కార్యదర్శి కూతురు మహేందర్, నాయకులు రవీందర్‌రెడ్డి, మాణెయ్య, కార్యకర్తలు ఉన్నారు.


చేవెళ్ల: బీజేపీ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు


షాద్‌నగర్: బీజేపీ జెండావిష్కరణలో బీజేపీ నేతలు

బీజేపీదే అధికారం

శంకర్‌పల్లి: వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ మండల అధ్యక్షుడు రాములుగౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బీర్ల సురేశ్ అన్నారు. గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్టీ గ్రామ స్థాయి నుంచి బలోపేతమవుతోందన్నారు. ఈ కార్యక్రమం పార్టీ చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజేందర్ సింగ్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లోకేశ్, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై కక్ష సాధింపు

షాద్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం బీజేపీ నేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందని.. నేతలు త్యాగాలకు సిద్ధమవ్వాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం షాద్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను డాక్టర్ విజయ్‌కుమార్ ఆవిష్కరించి మాట్లాడుతూ.. విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నిస్తున్న పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్‌పై బీఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి జైలులో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కుట్రలకు బీజేపీ భయపడదన్నారు. ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన భాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. రాచరిక పాలన కొనసాగిస్తున్న సీఎం కేసీఆర్‌కు వచ్చే ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, కృష్ణారెడ్డి, వంశీకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, లక్ష్మీకాంత్‌రెడ్డి, మురళి, నర్సింహ, ప్రభు, సుభాశ్, వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, పద్మారెడ్డి, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఎల్కిచర్లలో..

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం పెద్దఎల్కిచర్ల గ్రామంలో గురువారం బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఎగురవేసి మిఠాయిలు పంచుకున్నారు. అనంతరం బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి భూపాలచారి మాట్లాడుతూ.. పార్లమెంట్‌లో మూడు సీట్ల నుంచి 300పై సీట్లను బీజేపీ కైవసం చేసుకుని అతి పెద్ద పార్టీగా అవతరించిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, కృష్ణారెడ్డి, భీమయ్య, కృష్ణయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

జెండా ఎగురవేసిన నాయకులు

కేశంపేట: బీజేపీ ఆవిర్భావ వేడుకలను పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహయాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి: నాగరాజుచారి

కొత్తూరు: వచ్చే ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమే అని పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు నాగరాజు చారి అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన ఆవిర్భావ దినోత్సవంలో ఆయన జెండా ఆవిష్కరించారు. మోదీ పాలనలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్సింహాగౌడ్, జగన్‌గౌడ్, గణేశ్, రాఘవేందర్‌రెడ్డి, మల్లేశ్, సురేందర్, ప్రవీణ్, ఆదిత్య, నవీన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, నర్సింహ, ఉదయ్‌కుమార్, శివాజీ పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని వినియోగించుకోవాలి

డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భానుప్రకాశ్

షాద్‌నగర్: దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భానుప్రకాశ్ అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పీఅండ్‌జీ పరిశ్రమ వారు కళాశాలలో గ్రంథాలయానికి 1600 తెలుగు అకాడమీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని పీఅండ్‌జీ పరిశ్రమ వారు ఎంతో విలువైన పుస్తకాలను కళాశాలకు అందజేయడం హర్షనీయమన్నారు. విద్యార్థులు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతీ విద్యార్థి క్రమ శిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. చదువుల్లో రాణించి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కలలను సాకారం చేయాలన్నా రు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు రాధి కా లీల, శుభ్రాంశుదత్త, ఉమామహేశ్వరి, మౌనిక, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పుస్తకాలను అందజేస్తున్న పరిశ్రమ ప్రతినిధులు